నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
శుక్రవారం | జనవరి 17, 2025 | www.navatelangana.com

సాయిబాబా ఆలయ హుండీ లెక్కింపు

- ఆదాయం రూ.18,830

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలో గల శ్రీ సాయిబాబా ఆలయంలోని హుండీని గురువారం లెక్కించారు. రెండు నెలలకు సంబంధించి రూ.18,830 నగదు, వెండి వస్తువులు ఆదాయంగా వచ్చినట్టు ఆలయ కమిటీ ప్రెసిడెంట్ బోషివార్ ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గంపల్వార్ గంగాధర్ తెలిపారు. కార్యక్రమంలో భక్తులు సాయినాథ్, అజయ్, శ్రీపద్, ప్రకాష్ తదితరులున్నారు.


హుండీని లెక్కిస్తున్న పలువురు

నేడు డయల్ యువర్ ఆర్టీసీ

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిజామాబాద్ రీజియన్‌లో డయల్ యువర్ ఆర్టీసీ ఆఫీసర్ కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నట్టు కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిరా ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు, సూచనలకు ఈ కింది ఫోన్ నెంబర్‌కు డయల్ చేయాలని ఆమె ఆ ప్రకటనలో సూచించారు. రీజినల్ మేనేజర్, నిజామాబాద్ 9959226011, డిపో మేనేజర్ ఆర్మూర్ 9959226019, డిపో మేనేజర్ బోధన్ 9959226001, డిపో మేనేజర్ నిజామాబాదు-1 9959226016, డిపో మేనేజర్ నిజామాబాద్-2 9959226017, డిపో మేనేజర్ కామారెడ్డి 9959226018, డిపో మేనేజర్ బాన్సువాడ 9959226020 నెంబర్లకు ఫోన్ చేసి తమ విలువైన సూచనలు తెలుపాలని సూచించారు. ప్రయాణంలో ఏమైనా ఇబ్బంది కలిగినా పైన తెలిపిన నెంబర్లకు ఫిర్యాదు చేయొచ్చని రీజినల్ మేనేజర్ టి.జోస్నా ఒక ప్రకటనలో తెలిపారని ఆమె పేర్కొన్నారు.

అతివేగంతోనే ప్రాణాలు పోతున్నాయ్

- వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి
- ప్రజల్లో అవగాహన తప్పనిసరి
- రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



వారోత్సవాల్లో భాగంగా మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-లింగంపేట్

వాహనాలు నడిపేవారు తప్పుడు తోవలో నడిపితే ప్రమాదాలు జరుగుతాయని, తద్వారా ప్రాణాలు కోల్పోతారని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఖాద్రి ఫామ్ హౌస్‌లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై సమావేశాన్ని నిర్వహించారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తొలుత మెగా రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి రోడ్డు భద్రతా మాసోత్సవాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రతలపై సమాజంలో ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండేలా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వాహనాలు నడిపే ముందు వాహనదారునికి సాధారణ రూల్స్ తెలిసి ఉండాలని, తప్పుడు తోవలో వాహనాలను నడుపకూడదని, అలా నడిపే సమయంలో ప్రమాదాలు జరుగుతాయన్నారు. వాహనాలు నడిపే సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడవద్దని, వాహనాలు అతివేగంగా నడిపించకూడదని సూచించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మత్తు పానీయాలు సేవించి వాహనాలు నడుపవద్దని తెలిపారు. రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది, జలమండలి సభ్యులు మొహమ్మద్ మోయెనమ్మద్ ఖాద్రి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సామాజిక సేవలో భాగంగా 200 హెల్మెట్‌లు, వందలాది మందికి భోజనాలు ఏర్పాటు చేయడంతో ఆయనను జిల్లా కలెక్టర్ అభినందించారు. అదనపు ఎస్పీ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపే విధంగా అలవాటు చేసుకోవాలని తెలిపారు. అతి వేగం, ర్యాష్‌గా వెళ్లడం వలన ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. జిల్లా రవాణా శాఖాధికారి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. సగటున దేశంలో 1.70 లక్షల మంది, రాష్ట్రంలో 6000 మంది, కామారెడ్డి జిల్లాలో 270 మంది ప్రమాదాల వలన మరణిస్తున్నారని తెలిపారు. అతివేగం ప్రమాదాలకు కారణమని అన్నారు. ప్రతీ వాహన చోదకులు హెల్మెట్ ధరించాలని, సీటు బెల్ట్ ధరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్, హెల్మెట్‌లను పంపిణీ చేశారు. రక్తదాన శిబిరానికి పెద్ద ఎత్తున యువకులు ఆయా గ్రామాల నుంచి తరలివచ్చారు. ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డాక్టర్ సాయికుమార్, డాక్టర్ హిమబిందు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్, జిల్లా గ్రామీణాభివద్ధి అధికారి సురేందర్, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్న, డిఎస్పీ శ్రీనివాస్, సిఐ సురేందర్, లింగంపేట ఎస్సై సుధాకర్, రెడ్‌క్రాస్ డివిజన్ అధ్యక్షులు రవిగౌడ్, రెడ్‌క్రాస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్, ఆయా మండలాల ఎస్ఐలు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'న్యాయవాది పరిషత్ క్యాలెండర్' ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రధాన న్యాయమూర్తి

- పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

నవతెలంగాణ-కామారెడ్డి

న్యాయవాది పరిషత్ 2025 సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కోర్టులో కామారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.వి.ఆర్.ఆర్ వరప్రసాద్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఇందులో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించి తన చేతుల మీదుగా న్యాయవాదులకు క్యాలెండర్లను అందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పరిషత్ జిల్లా అధ్యక్షులు బి.దామోదర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సంతోష్‌శర్మ, ఉపాధ్యక్షుడు సందీప్‌రెడ్డి, కార్యదర్శి భార్గవ్, చంద్ర భూపాల్, కోశాధికారి గంగరాజు, న్యాయవాదులు భూషణ్‌రెడ్డి, భూపాల్, సతీష్, యాదగిరి, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్ ప్రధాన కాలువ ద్వారా సాగునీరు అందించడమే ధ్యేయం

- నీటిపారుదల శాఖ ఏఈ

నవతెలంగాణ-ఎడపల్లి

నిజాంసాగర్ ప్రధాన కాలువ ద్వారా సరఫరా అవుతున్న సాగునీటిని డి46 ఉప కాలువ ద్వారా పెంటకలాన్, పెగాడపల్లి గ్రామాల చెరువులకు, రైతాంగానికి సాగునీరు అందించడమే తమ ధ్యేయమని నీటిపారుదల శాఖ ఏఈ తెలిపారు. గురువారం డి46 ఉపకాలవలో పేరుకుపోయిన చెత్తాచెదారంతో పాటు పిచ్చి మొక్కలను నీటి పారుదల శాఖ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాంసాగర్ ప్రధాన కాలువ ద్వారా సరఫరా అవుతున్న కాలువ నీళ్ల కింది ఆయకట్టు ఉప కాల్వ ద్వారా రైతుల పంట పొలాలతో పాటు సమీపంలో ఉన్న చెరువులను నింపుకోవడానికి అవకాశాన్ని కల్పించినట్టు ఏఈ తెలిపారు. డి46, డి46/3 ఉపకాలువ ద్వారా సరఫరా అవుతున్న సాగునీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.


కాలువను శుభ్రం చేస్తున్న సిబ్బంది

పడీత్ భూములను గుర్తించాలి

నవతెలంగాణ-తాడ్వాయి

పంట పండని పడీత్ భూములను పూర్తి స్థాయిలో పరిశీలించాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ రైతు ఆత్మీయ భరోసా కింద మండల కేంద్రంలో చేపడుతున్న సర్వేను పరిశీలించి మాట్లాడారు. పంట పండని గట్టు భూములను రియల్ ఎస్టేట్లో రోడ్లు వేసిన, రాళ్లతో పంట పండకుండా వథాగా ఉన్న గట్టు భూములను గుర్తించి పూర్తిస్థాయిలో సర్వే నంబర్లు, హద్దులు గుర్తించి నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి నరసింహులను ఆదేశించారు. ప్రజాపాలనలో చేసుకున్న దరఖాస్తులను బేస్ చేసుకొని సర్వే చేయాలని అన్నారు. వ్యవసాయ భూమి లేని పేదలను సైతం గుర్తించాలన్నారు. ఈ సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పూర్తి సమాచారం సేకరించి నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రంగనాథరావు, డిసిఎస్ఓ మల్లికార్జున్, తహసీల్దార్ రహీముద్దీన్, ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, వ్యవసాయ శాఖ అధికారి నర్సింలు, పంచాయతీ కార్యదర్శి బాలు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు తదితరులున్నారు.

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రాంతీయ రవాణా కమిటీ మెంబర్

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రాంతీయ రవాణా అథారిటీ మెంబర్‌గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నియమించబడిన ఎజాజ్ ఖాన్ కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి ప్రభుత్వ ఉత్తర్వును అందజేశారు. ఈ కార్యక్రమములో జిల్లా రవాణా అధికారి కె.శ్రీనివాస్‌రెడ్డితో పాటు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



అనాథ వృద్ధులుంటే సమాచారం ఇవ్వండి

నవతెలంగాణ-రెంజల్

గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి ఆధారం లేని అనాథ వృద్ధులు ఉంటే ప్రభుత్వ, రెడ్‌క్రాస్ అనుబంధంతో ఈనెల 10న ఏర్పాటు చేసిన వద్ధాశ్రమంలో చేర్పించాలని రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు కరిపే రవీందర్ కోరారు. ఎలాంటి ఆధారం లేని జిల్లా వాసులై 60 సంవత్సరాల పైబడినప్పటికీ తన పనులు తాను చేసుకుని విధంగా ఉన్నటువంటి ఏ ఆధారం లేని వద్ధులను ఈ ఆశ్రమంలో చేర్పించవచ్చని ఆయన పేర్కొన్నారు. వారి ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, స్థానిక గ్రామ కార్యదర్శిచే ఆయనకు ఎలాంటి ఆధారం లేదని ధ్రువీకరణ పత్రం, ఆ వద్ధిని రెకమండు చేసినటువంటి వారి వివరాలను తెలియపరచాలన్నారు. పై వివరాలతో జిల్లా వద్ధుల శిశు సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో లేదా రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో గాని, ఓల్డ్ ఏజ్ హోమ్ రాంపూర్, డిచ్‌పల్లిలో సంప్రదించాలని ఆయన సూచించారు.

క్రీడలతో మానసికోల్లాసం

- మాజీ వైస్ ఎంపీపీ నర్సింలు

నవతెలంగాణ-తాడ్వాయి

క్రీడలతో మానసకోల్లాసం పెరుగుతుందని మాజీ వైస్ ఎంపీపీ నరసింహులు అన్నారు. సంక్రాంతి దినోత్సవాల్లో 12వ వార్షికోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న వాలీబాల్ ప్రీమియర్ లీగ్స్ పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడల్లో ఓటమి చెందిన క్రీడాకారులు నిరుత్సాహ పడకుండా క్రీడా నైపుణ్యాన్ని పెంచుకొని ముందుకుసాగాలని సూచించారు. సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా 12వ వార్షికోత్సవంలో ఈ ఏడు క్రీడా పోటీలు నిర్వహించినట్టు నిర్వాహకులు, సీనియర్ క్రీడాకారులు మిద్దె స్వామి అన్నారు. క్రీడాకారులకు దాతలు సహకరించి ఉత్తేజపరచాలని కోరారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివద్ధి కమిటీ అధ్యక్షులు మేకల రాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అంబీర్ శ్యాంరావు, నాయకులు, మాజీ ఉప సర్పంచ్ సంతాజిగారి సుధాకర్‌రావు, సంజీవరెడ్డి, బాలయ్య, అశోక్ పవర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.


వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

ఐకేపీ కార్యాలయంలో సెర్ప్ ఇంటర్నల్ ఆడిటింగ్

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ ఐకెపి కార్యాలయంలో గురువారం సెర్ప్ ఇంటర్నల్ ఆడిటింగ్‌ను నిర్వహించినట్లు ఏపీఎం చిన్నయ్య పేర్కొన్నారు. సిటిఓ ఆడిటర్స్ మధు, మురళీ ఆడిట్ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిలు భాస్కర్, శివకుమార్, రాజయ్య, కష్ణ, సునీతతో పాటు ఆయా గ్రామాలలోని వీవోఏలు పాల్గొన్నారు.

రైతు భరోసా సర్వే పరిశీలించిన సబ్ కలెక్టర్

నవతెలంగాణ-వర్ని

మండలంలోని రైతు భరోసా సహాయం పొందటానికి అర్హత కలిగిన రైతుల వివరాల సర్వేను గురువారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో పరిశీలించారు. రైతుల నుంచి వివరాలు సేకరణ, పంటలు పండిస్తున్నారా?, పండించటం లేదా? అనే వివరాలు పకడ్బందీగా తీసుకోవాలని, ఆయన స్థానిక మండల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సాయిలు, ఏఈఓ తదితరులున్నారు.


సర్వేను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

సోయా పంటను కొనుగోలు చేయాలి

- రైతుల రాస్తారోకో

నవతెలంగాణ-మద్నూర్

మార్కెట్ యార్డులో ఉన్న సోయా పంటను కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో కొనుగోల్లు జరగకుండా నిలిచిపోయిన సోయా పంట రైతులు రోడ్డెక్కి రాస్తారోకో చేపట్టారు. ఈ విషయాన్ని మద్నూర్ తహసీల్దార్ ఎండి ముజీబ్.. బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆమె మద్నూర్‌కు చేరుకుని తహసీల్దార్ కార్యాలయంలో రైతులతో మాట్లాడారు. సింగిల్ విండో ఆధ్వర్యంలో జరిగిన సోయా పంట మద్దతు ధర కొనుగోళ్లపై సబ్ కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఈ నెల 7వ తేదీన కొనుగోళ్లను పూర్తిగా నిలిపివేశారని, దీంతో దాదాపు మార్కెట్ యార్డులో 5వేల నుంచి 10వేల క్వింటాళ్ల వరకు సోయా పంట నిల్వ ఉందని, ఎలాగైనా తమ పంటను కొనుగోలు చేపట్టాలని కోరారు. అనంతరం రైతులు సబ్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కొనుగోళ్ల కోసం జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించి కొనుగోల్లు జరిగే విధంగా శాయశక్తులా కృషి చేస్తానంటూ రైతులకు హామీనిచ్చారు. సబ్ కలెక్టర్ హామీతో రైతులు శాంతించారు.


సబ్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న రైతులు


రాస్తారోకో చేస్తున్న రైతులు

సర్వేను త్వరగా పూర్తి చేయాలి

- సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్లు

నవతెలంగాణ-దోమకొండ/రామారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రభుత్వ పథకాల అమలు సర్వేను అధికారులు క్షేత్రస్థాయిలో చేయాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ విక్టర్ అన్నారు. దోమకొండ మండలంలోని చింతామన్‌పల్లి, ముత్యంపేట్, అంచనూరు గ్రామాలలో రైతు భరోసా, నూతన రేషన్‌కార్డ్, తదితర దరఖాస్తుల సర్వేను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేవిధంగా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో వ్యవసాయం సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించాలని, నూతన రేషన్ కార్డ్‌ల జాబితాను నిబంధనల ప్రకారం సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పలు పథకాల సర్వేను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ సంజయ్ రావు, పంచాయతీ కార్యదర్శులున్నారు.


దోమకొండ : సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

రామారెడ్డి : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వేను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. మండలంలోని గొల్లపల్లిలో నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని, సాగు భూములను గుర్తించాలని, రేషన్ కార్డులు నిజమైన లబ్దిదారులను ఎంపిక య్యేలా సర్వే ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ సువర్ణ, ఎంపీడీవో తిరుపతిరెడ్డి, వ్యవసాయ అధికారిణి భాను శ్రీ, పంచాయతీ కార్యదర్శి జనార్ధన్, ఏఈఓ రాకేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని హత్య

- బుస్సాపూర్ హత్య కేసును ఛేధించిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి

నవతెలంగాణ-బాల్కొండ

వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని స్నేహితుడే హత్య చేసినట్లు ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు. మెండోరా మండలం బుస్సాపూర్‌లో ఈ నెల14న జరిగిన హత్య వివరాలను గురువారం మండల కేంద్రంలోని సర్కిల్ ఆఫీస్‌లో వెల్లడించారు. మహారాష్ట్ర నుంచి వచ్చి బుస్సాపూర్‌లో స్థిరపడ్డ దిలీప్ శర్మ, ఇదే గ్రామానికి చెందిన శ్రీకర్‌తో పరిచయం ఏర్పడి స్నేహంగా మారింది. తరచూ ఇద్దరు కలిసి మద్యం తాగేవారు. మెండోరాలోని ప్రైవేట్ స్కూల్‌లో కొడిచర్ల గ్రామానికి చెందిన అక్షయ టీచర్‌గా పనిచేస్తూ అక్కడ బస్ డ్రైవర్‌గా పని చేస్తున్న శ్రీకర్‌తో అక్షయకు చనువు పెరిగి వివాహేతర సంబంధం ఏర్పడింది. శ్రీకర్ ద్వారా అక్షయ దిలీప్ శర్మకు పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో అక్షయను మరిచిపోవాలని లేదంటే చంపుతానని దిలీప్ శర్మ శ్రీకర్‌ను బెదిరించేవాడు. ఈ క్రమంలో 13న దిలీప్ శర్మ భార్య సాగరిక సంక్రాంతికి తన సొంత గ్రామమైన బడాపూర్‌కు ఇద్దరు పిల్లలతో వెళ్ళింది. ఇదే అదునుగా భావించిన దిలీప్ శర్మ రాత్రి అక్షయను తీసుకుని రావాలని శ్రీకర్‌ను కోరాడు. ఆరోజు రాత్రి అక్షయతో ఉన్నాడు. తనను చంపుతానని బెదిరించిన దిలీప్ శర్మ మాటలను శ్రీకర్ మనసులో పెట్టుకుని తన అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని ఇదే అదునుగా భావించి అక్షయతో కలిసి పథకం వేశాడు. గాఢనిద్రలో ఉన్న దిలీప్ శర్మ తలపై సిమెంట్ ఇటుకతో మోది హత్య చేసి ఇంటికి తాళం వేసి పరారయ్యారు. కేసు విచారణ చేపట్టిన పోలీసులు ఆధారాలు సేకరించి రెండు రోజులలో కేసును ఛేదించి హత్య చేసిన ఇద్దరు నిందితులను గురువారం బుస్సాపూర్‌లో అరెస్టు చేశారు. విచారణ అనంతరం రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు. కేసు ఛేదించిన బాల్కొండ, మెండోరా, ముప్కాల్ ఎస్ఐలు నరేష్, నారాయణ, సిబ్బందిని సీఐ అభినందించారు.



దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు అరెస్టు

- వివరాలు వెల్లడించిన ఏఎస్పీ చైతన్యరెడ్డి


వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు రెండు మండలాల్లో ఆలయాల్లో దొంగతనం చేస్తున్న దుండగులను పట్టుకున్నట్టు కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్యరెడ్డి తెలిపారు. ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. గురువారం పట్టణ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. "ఈ నెల 10న కామారెడ్డిలోని అశోక్‌నగర్ కాలనీలో గల ఐదు ఆలయాల్లో జరిగిన దొంగతనంపై ఆలయ చైర్మన్ ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టాం. గురువారం హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద ముగ్గురు అనుమానితుల్ని పట్టుకున్నాం. వారిని విచారించగా కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో 5, దేవునిపల్లి పరిధిలో 3, భిక్కనూర్, రామారెడ్డి, ఎడపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 11 దొంగతనాలు చేసినట్లు తేలింది. ఈ కేసులో కామారెడ్డికి చెందిన నిమ్మలవోయిన సురేష్, డిచ్‌పల్లి మండలం నడిపల్లికి చెందిన రుద్రబోయిన గణేశ్, ఎడపల్లి మండలం తాడెం గ్రామానికి చెందిన గాజుల శ్రీధర్‌ను అరెస్ట్ చేశాం. వీరి వద్ద నుంచి రూ.4 లక్షల విలువ చేసే మూడు గ్రాముల బంగారం, మూడు బైకులు, రెండు మైక్ సెట్లు, ఒక ఆటో, ఒక మేక, 7 జతల వెండి కండ్లు, ట్రాక్టర్ బ్యాటరీ, సెల్‌ఫోన్ రికవరీ చేశాం. నిందితులను రిమాండ్‌కు తరలించనున్నాం." అని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, పట్టణ ఎస్ఐ శ్రీరామ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు బోధన్‌లో నాయకులతో ఎమ్మెల్యే సమావేశం

నవతెలంగాణ-బోధన్/రెంజల్

బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో శుక్రవారం ఇందిరమ్మ కమిటీ సభ్యులతో, పార్టీ నాయకులతో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సమావేశం నిర్వహించనున్నట్టు సీనియర్ నాయకులు గంగాశంకర్, నాగేశ్వరరావు, నరేందర్‌రెడ్డి, మంధర్న రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఇందిరమ్మ కమిటీలు, నాయకులతో చర్చించనున్నారని పేర్కొన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, బూత్ కమిటీ సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.

నేడు రెంజల్‌కు ఎమ్మెల్యే రాక..

రెంజల్ : రెంజల్ మండలానికి మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి శుక్రవారం హాజరుకానున్నట్టు రెంజల్ మండలాధ్యక్షులు మోబీన్ ఖాన్ తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు అంబేద్కర్‌నగర్ నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ, 3 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ, 3.30 రైతు వేదికలో బూత్, ఇందిరమ్మ కమిటీ సమావేశం, 4 గంటలకు దండిగుట్ట గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణాన్ని ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీ పోస్టుల భర్తీకి అనుమతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్-8, అసోసియేట్ ప్రొఫెసర్-2, అసిస్టెంట్ ప్రొఫెసర్-28, ట్యూటర్-4, జూనియర్ రెసిడెంట్-18 సివిల్ అసిస్టెంట్ సర్జన్-7 పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీ చేయడానికి అనుమతి ఇచ్చిందని నిజామాబాద్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేశవ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుల దరఖాస్తుల స్వీకరణ తేదీ 17.01.2025 నుండి 20.01.2025 వరకు దరఖాస్తులను ప్రభుత్వ వైద్య కళాశాల నిజామాబాద్ కార్యాలయంలో స్వీకరించబడును అని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటు 20.01.2025 నాడు సమయం 11 గంటలకి ప్రభుత్వ వైద్య కళాశాల నిజామాబాద్ కార్యాలయంలో హాజరు కావాలని తెలిపారు. ఈ పోస్టుల సెలక్షన్ కొరకు ఈనెల 21న ఇంటర్వ్యూ ప్రభుత్వ వైద్య కళాశాల నిజామాబాద్ కార్యాలయంలో హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాల వెబ్సైట్ www.gmcnzb.org ను సంప్రదించాలని పేర్కొన్నారు.

రోగాల బారిన వరి పైరు

- ఆందోళన చెందుతున్న రైతులు



నవతెలంగాణ-మోపాల్

మండలంలో వరి పైరు మొత్తం రోగాల బారిన పడుతోంది. దిగుబడి ఎంత వస్తుందోనని రైతులు భయపడుతున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతులకు మనో ధైర్యం చెబుతూ పంట రోగాల నుండి రక్షించడానికి కావలసిన మందులను వారికి తెలియపరుస్తూ అవగాహన కల్పించాలని కోరుతున్నారు. కేవలం రైతు వేదికల కూర్చుండడమే తమ పని కాదని, అధికారులు నిరంతరం వ్యవసాయ క్షేత్రాలకు పర్యటిస్తూ రైతులకు నూతన వంగడాల గురించి తెలియజేస్తూ రసాయనాలు గురించి కూడా నిరంతరం వారికి తెలియపరుస్తూ ఉండాలని కోరుతున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో

- ఒకరికి ఒకరోజు జైలు శిక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్/నిజామాబాద్ రూరల్

నగరంలోని ఐదవ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష పడిందని ఐదవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంగాధర్ గురువారం తెలిపారు. నగరంలోని ఐదవ పోలీస్ స్టేషన్ పరిధిలో.. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు నిర్వహించగా బద్ది భూమయ్య అనే వ్యక్తి మద్యం తాగి పట్టు పడగా కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచామన్నారు. విచారించిన రెండవ క్లాస్ మెజిస్ట్రేట్ బద్ది భూమయ్య కి ఒక రోజు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పలువురికి జరిమానా, జైలు శిక్ష

నిజామాబాద్ రూరల్ : ముబారక్ నగర్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించగా 10 మంది పట్టు బడ్డారు. వీరిని గురువారం కోర్టు మెజిస్ట్రేట్ ముందు ప్రొడ్యూస్ చేశారు. ఏడుగురికి రెండు వేల రూపాయల జరిమానా ముగ్గురికి ప్రకాష్, నారాయణ, భూమయ్య, దయాకర్‌కుజైలు శిక్ష విధించారు.

ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కమిటీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని మాదిగ సంఘ భవనంలో గురువారం నిర్వహించిన సమావేశంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల ఇంచార్జి సింగారపు భూమేష్ తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ సూచనల మేరకు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మార్పీఎస్ మండల నూతన అధ్యక్షులుగా పాలెపు కిషోర్ (హాస కొత్తూర్), ఉపాధ్యక్షులుగా పత్రి శ్రావణ్ (కమ్మర్ పల్లి), ప్రధాన కార్యదర్శిగా కొలిప్యాక బోర్రన్న(కొన సముందర్), కార్యదర్శిగా ధర్పల్లి రాకేష్ (నర్సాపూర్), సంయుక్త కార్యదర్శిగా సిహెచ్ దేవేందర్ (చౌట్ పల్లి), కోశాధికారిగా పోడేటి ధర్మయ్య (హాస కొత్తూర్) ప్రధాన సలహాదారులుగా బెజుగం గంగాధర(కమ్మర్ పల్లి), పత్రి రవి (ఉప్లూర్), పాలెపు రాజేశ్వర్ (నాగాపూర్), పాలెపు రవి కిరణ్ (నాగాపూర్) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏబిసిడి వర్గీకరణే ప్రధాన లక్ష్యంగా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల ఇంచార్జ్, మాజీ సర్పంచ్ ఉగ్గెర భూమేశ్వర్, కమ్మర్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

- జిల్లా యువజన విభాగం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిన్నటి బీఆర్ఎస్ కార్యకర్తల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని జిల్లా యువజన విభాగం పక్షాన నాయకులు అన్నారు. గురువారం నగరంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం ఎల్లమ్మ గుట్ట లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన విభాగం నాయకులు అభిలాష్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆర్మూర్ నియోజకవర్గ యువతను ఇజ్రాయెల్ దేశానికి ఏవిధంగా పంపించారు? అసలు (టాంకాం-తెలంగాణ ఓవర్‌సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ) సంస్థ ద్వారా ఇంటర్వ్యూ తీసుకొని పంపిస్తారు కానీ మీరు ఎలా పంపించారో తెలిపాలని అన్నారు.. ఎలక్షన్‌లో రూపాయికే వైద్యం అందిస్తాను అన్నారు, ఇప్పటివరకు మీరు ఎంత మందికి వైద్యం అందించారో ఆర్మూర్ ప్రజలకు తెలియజేయాలని ప్రశ్నించారు. ఆర్మూర్ నియోజక వర్గంలో ప్రతీ గ్రామంలో సంవత్సరానికి 10 చొప్పున ఇండ్లు కట్టిస్తానని అన్నారు.. మరి ఎన్ని గ్రామాలకు ఇప్పటివరకు ఇండ్లు కట్టించారు తెలియజేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ మాజీ శాసన సభ్యులు ఆశన్న గారి జీవన్ రెడ్డి వేలకోట్ల నిధులు తీసుకువచ్చి ఆర్మూర్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేశారు. ఇందులో 10శాతం అయిన అభివృద్ధి చేసి చూపించండి అంటూ సవాల్ విసిరారు. సమావేశంలో కృణాల్, రాజు, సంతోష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో సీజన్లకు సరిపడా యూరియా

- జిల్లా వ్యవసాయ అధికారి వాజీద్ హుస్సేన్



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

నవతెలంగాణ-ఆర్మూర్

జిల్లాలోని ప్రతి సొసైటీలో సీజన్‌కు సరిపడు యూరియా అందుబాటులో ఉంచినట్టు జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ తెలిపారు. ఆలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో గ రికార్డులను అందుబాటులో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 202 సొసైటీలు ఉన్నాయని, 75 వేల మెట్రిక్ టన్నులు అవసరం ఉండగా 56,796 మెట్రిక్ టన్నులు వచ్చినట్టు తెలిపారు. సొసైటీల సిఈఓలు కావలసిన మోతాదులో విడతల వారీగా రైతులకు అందజేయాలని తెలిపారు. ప్రతి బస్తా ఈపాస్ మిషన్ ద్వారానే ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూర్ ఏవో రాంబాబు, సొసైటీ సీఈఓ తొర్తి మల్లేష్, క్లర్కు ముత్యం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ యోధుడు ఎస్ జైపాల్ రెడ్డికి నివాళులు

నవతెలంగాణ- ఆర్మూర్

తెలంగాణ యోధుడు, ఉత్తమ పార్లమెంటేరియన్, కేంద్ర మాజీ మంత్రి ఎస్. జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సాకారంలో జైపాల్ రెడ్డి పోషించిన పాత్ర ప్రజలెప్పుడూ మరిచిపోలేరని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ సాధన కోసం నిశ్శబ్ద సైనికుడిలా జైపాల్ రెడ్డి దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమన్వయం చేసి అత్యంత కీలక పాత్ర పోషించిన మట్టి బిడ్డ అని కొనియాడారు. రాజకీయాల్లో నిష్కళంక నేతగా, విలువలకు ప్రతీకగా జైపాల్ రెడ్డి నిలిచారన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ చిన్నారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, డైరెక్టర్ ఫయాజ్, అజ్జు, జిమ్మీ రవి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలి

- ఇంచార్జీ పోలీస్ కమిషనర్ సింధు శర్మ



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ ప్రజలు నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలని ఇంచార్జీ పోలీస్ కమిషనర్ సింధు శర్మ తెలిపారు. జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్, ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదన్నారు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ అనుమతులు తప్పనిసరిగా పొందాలని తెలిపారు. ఎక్కువ శబ్దంతో డిజేలను ఏర్పాటుచేయరాదన్నారు. రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని తెలిపారు. ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే 72 గంటల ముందుగా సంబంధిత అధికారుల నుంచి ముందస్తుగా అనుమతి తీసు కోవాల న్నారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు డిజేల సౌండ్ పూర్తిగా నిషేదం గలదని తెలిపారు. డ్రోన్‌ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపద్యంలో నియంత్రణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, పాస్పోర్టు, వీసా, రవాణా, టూరిస్ట్ తదితర సేవలు, కల్పిస్తామని మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు, అనదికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయలన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీచేయడం జరిగింది. నిబంధనలను ఎవ్వరయిన అతిక్రమించినయెడల వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమిషనర్ సింధూ శర్మ తెలిపారు. ఇట్టి ఉత్తర్వులు తేది 16-01-2025 నుండి తేది 31-01-2025 వరకు అమలులో ఉంటుంది కావున ప్రజలందరూ సంబంధిత పోలీస్ అధికారులకు సహకరించాలన్నారు.

అనాథ వృద్ధులు ఉంటే వివరాలతో పంపించాలి

- ప్రభుత్వ, రెడ్‌క్రాస్ అనుబంధంతో వృద్ధుల ఆశ్రమం

నవతెలంగాణ-కంఠేశ్వర్

10న ప్రభుత్వ రెడ్‌క్రాస్ అనుబంధంతో వృద్ధుల ఆశ్రమం ప్రారంభించారని, తమ దృష్టిలో అనాథ వృద్ధులు ఎవరైనా (ఈ జిల్లా వాసులు) ఉంటే వ్యక్తిగత వివరాలతో పంపించాలని నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు, ఆరోగ్య సంబంధిత ఫైల్ (ఉన్నచో), సంబంధిత గ్రామపంచాయతీ నుంచి (అనాథ వృద్ధులేనని) ధ్రువీకరణ పత్రము, రెకమండ్ చేయువారి పూర్తి వివరాలు, మొబైల్ నెంబర్,

60 సంవత్సరాలపై బడి ఉండి స్వస్థతతో ఉండి వారి పనులు వారు చేసుకునే విధంగా ఉండాలని పేర్కొన్నారు. వివరములతో జిల్లా వృద్ధుల, శిశు సంక్షేమ అధికారి కార్యాలయంలో గాని రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయం, ఖలీల్ వాడిలో లేదా ఓల్డ్ ఏజ్ హెూమ్ రాంపూర్, డిచ్పల్లి మండలం నందు సంప్రదించి చేర్పించగలరని తెలియజేశారు. సంప్రదించ వలసిన మొబైల్ నెంబర్‌లు రెడ్‌క్రాస్ చైర్మన్ 9849933300, రెడ్‌క్రాస్ పిఆర్ఓ 8688887004, ఓల్డ్ ఏజ్ హెూమ్ కో ఆర్డినేటర్ 9618844461 సంప్రదించాలని పేర్కొన్నారు.

వేయి గొంతుకలు.. లక్ష డప్పులు రథయాత్ర ప్రారంభం



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రకంగా వేయి గొంతుకలు లక్ష డప్పుల రథయాత్ర మొదలైంది. ఈ మేరకు గురువారం మచ్చ దేవేందర్, అందె భాస్కర్, ఇంజం వెంకట స్వామి మాదిగ చేతుల మీదుగా నగరంలోని పులాంగ్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభించారు. ఈ రథయాత్ర ఉమ్మడి నిజామా బాద్ జిల్లాలోని 58 మండలాలు తిరిగి మాదిగలను, సమాజాన్ని చైతన్యం చేస్తుందని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు అన్నారు. ఫిబ్రవరి 7 నాడు జరిగే వెయ్యి గొంతుకలు లక్ష డప్పులు సాంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంత్ చెయ్యాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ రథయాత్రలో జిల్లా వ్యాప్తంగా డప్పు కళాకారులు వందలాదిగా వచ్చి పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమంలో మాదిగ కళా మండలి జిల్లా అధ్యక్షులు నల్ల మహేందర్ మాదిగ, డప్పు కళాకారుల మండలి అధ్యక్షుడు డప్పు సంతోష్ మాదిగ, రాంపూర్ సాయి మాదిగ, భూమేష్ మాదిగ, నవీన్ మాదిగ, చిట్టి బాబు, డోలక్ దుశాంత్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు సరికేలా పోశెట్టి మాదిగ, మైలారం బాలు మాదిగ, మంద ప్రభాకర్ మాదిగ, ఎంఈఎఫ్ జాతీయ నాయకులు తెడ్డు గంగారాం మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎంఎంఎస్ నాయకులు, ఎంఎస్ఎఫ్ నాయకులు, మాదిగ కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డును పునర్ నిర్మించాలి

- టీయుసీఐ



మాట్లాడుతున్న టీయుసీఐ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డును పునర్ నిర్మించాలని టీయుసీఐ నాయకులు అన్నారు. ట్రేడ్ యూనియన్స్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసీఐ) జిల్లా కార్యవర్గ సమావేశం శ్రామిక భవన్, కోటగల్లిలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలు, కార్మికుల కర్తవ్యాలపై చర్చించారు. ఈ సందర్భంగా టీయుసీఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వనమాల కృష్ణ, కే. సూర్యం మాట్లాడుతూ... కార్మిక వర్గానికి అందుతున్న వేతనాలతో వారి జీవనం కష్టంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డును అన్ని కార్మిక సంఘాల ప్రాతినిధ్యంతో భర్తీ చేయాల్సింది పోయి, కేవలం ప్రభుత్వ అనుకూల ఒక సంఘంకే ప్రాతినిధ్యం ఇవ్వడం కార్మికులకు ద్రోహం చేయడమే అవుతుందన్నారు. మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డును వెంటనే పునర్ నిర్మించాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగాలైన ఆటో, మోటారు, హమాలి రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. మోడీ ప్రభుత్వం కార్మిక అనుకూల చట్టాలను రద్దుచేసి, కార్పొరేట్ కంపెనీల అనుకూల చట్టాలను తీసుకొస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా, శ్రమదోపిడికి పాల్పడుతున్నదన్నారు. అన్ని రంగాల కార్మికులకు శాస్త్రీయంగా వేతనాలను నిర్ణయించి, అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు వెంటనే కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. నిజ జీవితాలకు సరిపడా కనీస వేతనాలు, సామాజిక భద్రత, పని గంటల తగ్గింపుకై,

కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజ్‌కోసం ఉద్యమించాలన్నారు. ఈ ప్రెస్ మీట్‌లో టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్, జిల్లా అధ్యక్షులు ఎం.ముత్తన్న, జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు డి.రాజేశ్వర్, ఎం.వెంకన్న జిల్లా సహాయ కార్యదర్శి బీ.మల్లేష్, జిల్లా నాయకులు రవి, కిషన్, సత్యక్క, లక్ష్మణ్, మురళి, బి.లక్ష్మణ్, సాయరెడ్డి, కిరణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



మాట్లాడుతున్న ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఆటలు శారీరకంగానే కాకుండా మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయని ప్రగతిశీల మహిళా సంఘం.(పిఓడబ్ల్యూ) నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు వి. గోదావరి అన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం. (పీఓడబ్ల్యు) తెలంగాణ తల్లి పొదుపు సమైక్య కోటగల్లి నిజామాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి సందర్భంగా ముగ్గులు, మ్యూజికల్ చైర్, బీడీలు చుట్టేక్రీడలు నిర్వహించారు. సంక్రాంతి పండగ సందర్భంగా నిజామాబాద్. జిల్లా కేంద్రంలోని కోటగల్లిలో ప్రగతిశీల మహిళా సంఘం. (పిఓడబ్ల్యు) తెలంగాణ తల్లి పొదుపు సమైక్య కమిటీల ఆధ్వర్యంలో మ్యూజికల్ చైర్, బీడీలు చుట్టే పోటీలు, ముగ్గుల పోటీల నిర్వహించారు. ఆ పోటీల్లో 12 మంది విజేతులయ్యారు. మొదటి, రెండవ, మూడవ బహుమతులు ప్రకటించారు. పాఠశాలలకు వెళ్లే బాల, బాలికలకు మ్యూజికల్ చైర్ ఆడించారు. ఈ పోటీల్లో 12 మంది విజేతలకు పీఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు వి. గోదావరి. జిల్లా నాయకురాలు. నర్సక్క, కోటగల్లి. నాయకురాలు డి. పావని. అనిత. వాణి. వనిజ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు విజయమ్మ. గోదావరి మాట్లాడుతూ ఈరోజు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. స్త్రీ పురుషులు సమానమని చెప్పే పెద్దమనుషులు నేటికీ స్త్రీని రెండవ శ్రేణి పౌరులుగా మాత్రమే చూస్తున్నారని, మహిళలకు తగిన గుర్తింపు ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ ప్రతిభకు తగిన గుర్తింపు లేకుండా పోతుందని.. పురుషాధిక్య సమాజంలో మహిళల పోరాడి మన హక్కుల్ని కాపాడుకోవడం హక్కుల్ని సాధించుకోవడమే మార్గమని అన్నారు. కార్యక్రమంలో బుజ్జి, వర, స్వరూప, జ్యోతి, నిర్మల, సాహితీ, మహిళలు పాల్గొన్నారు.

బీడీ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓమయ్య

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఈనెల 30 31వ తేదీలలో కోరుట్ల పట్టణంలో జరిగే తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయుసీ కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు వై.ఓమయ్య మాట్లాడుతూ బీడీ కార్మికుల సంక్షేమం కోసం గత 50 సంవత్సరాలుగా నిరంతరం పోరాడుతూ కార్మికుల చట్టాలు సాధించి ఏకైక ఫెడరేషన్ బీడీ వర్కర్స్ ఫెడరేషన్ అని అన్నారు. రాష్ట్ర మహాసభలు కోరుట్ల పట్టణంలో జరుగుతున్నందున జిల్లాలోని బీడీ కార్మికులు, టేకేదారులు, బట్టి కార్మికులు, గుమస్తాలు ఈ మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభల్లో బీడీ పరిశ్రమపై జీఎస్టీ ఎత్తివేయాలని, నెలకు 26 రోజుల పని నాణ్యమైన తునికాకు , తంబాకు వేయాలని అన్నారు. ఈపీఎఫ్ ద్వారా రాజీనామా చేసిన కార్మికులకు 6000 కనీస పెన్షన్ అమలు చేయాలని, 100 పడకల ఈఎస్ఐసీ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని, ఎన్నికల హామీలో భాగంగా 4016 జీవన భృతి ఇవ్వాలని, అర్హులైన కార్మికులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించిన ఇల్లునిర్మించి ఇవ్వాలని, తదితర డిమాండ్లపై చర్చించి పోరాటాలను రూపొందించుకుంటామన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భానుచందర్, గౌరవాధ్యక్షులు చక్రపాణి, మహేష్, మల్లు బాయ్, సాబేర బేగం, తస్లీమా బేగం తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌ను కలిసిన కమల్



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రానికి చెందిన ఏబీవీపీ పూర్వ కార్యకర్త, బిజెపి మండల ఐటీ సెల్, సోషల్ మీడియా అధ్యక్షులు కమల్ ఇటీవల జాతీయ పసుపు బోర్డు చైర్ పర్సన్ గా నియమితులైన బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. బిజెపి నిజామాబాద్ జిల్లా సీనియర్ నాయకులు ఇందల్వాయ్ కిషన్ తో కలిసి గంగారెడ్డి స్వగ్రామం అంకాపూర్‌లోని తన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమల్ మాట్లాడుతూ ఇందూరు రైతుల కోరిక మేరకు పసుపు బోర్డు ప్రకటించిన భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించిన ఇందూర్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

శబరిమలలో అయ్యప్ప స్వామి ఆలయ ప్రధాన పూజారిని కలిసిన మాలధారులు



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణం నుండి బయలుదేరిన అయ్యప్ప స్వామి మాలదారులు శబరిమలలోని అయ్యప్ప స్వామి దర్శనం అనంతరం గురువారం అయ్యప్ప స్వామి ఆలయ ప్రధాన పూజారి (మెల్శాంతి) కృష్ణన్ పుట్టిని మర్యాదపూర్వకంగా కలిశారు. వీరిలో నలంద లకారం ప్రసాద్, లిల్లీపుట్ రామకృష్ణ , వడ్ల సోక్కాల శ్రీనివాస్, యోగిత్ రెడ్డి, నితిన్, స్వామి, భార్గవ్, , ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

దేగాంలో రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వే



సర్వే నిర్వహిస్తున్న అధికారులు

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూర్ మండలకేంద్రంలోని దేగాం గ్రామంలో గురువారం రైతు భరోసా సర్వేను ఏవో రాంబాబు నిర్వహించారు. ఈ సర్వేను జిల్లా వ్యవసాయ అధికారి వాజీద్ హుస్సేన్, ఆలూర్ తహసీల్దార్ రమేష్ పరిశీలిచారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వ్యవసాయానికి యోగ్యం కాని భూములు, అంటే రాళ్ల, రప్పలు, గుట్టలు, రోడ్ల నిర్మాణంలో కోల్పోయిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, నాలా కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు చేసిన భూములు, పరిశ్రమలకు తీసుకున్న భూములు, రైతుల నుంచి ప్రభుత్వం సేకరించిన భూముల వివరాలు సేకరించి పకడ్బందీగా సర్వే నిర్వహించారని సూచించారు. రేషన్ కార్డు సర్వేను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 92 మంది అర్హులు లిస్ట్ వచ్చిందని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సర్వే క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ఆలూర్ సొసైటీ వైస్ చైర్మన్ రాజేశ్వర్, డైరెక్టర్ దేగాం ప్రమోద్, ఏఈవో వసుధం, రమ్య జూనియర్ అసిస్టెంట్ కాళిదాస్, రైతులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు పోలీసులకు సహకరించాలి

నవతెలంగాణ-భిక్కనూర్



సీఐ, ఎస్సైలను సన్మానిస్తున్న గ్రామస్తులు

శాంతి భద్రతల కోసం పోలీసులకు సహకరించాలని సీఐ సంపత్ కుమార్ తెలిపారు. గురువారం పట్టణ కేంద్రంలో ఉన్న సర్కిల్ కార్యాలయంలో సీఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులును సిద్ధ రామేశ్వరనగర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, గ్రామస్తులు నర్సింలు, చంద్రయ్య, స్వామి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సదాశివనగర్



ఎన్నికైన నూతన కమిటీ

మండలంలోని మల్లన్నగుట్ట వద్ద గురువారం మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశాన్ని మాజీ మండల అధ్యక్షుడు సంగెం కాశీనాథ్, జనరల్ సెక్రెటరీ నాయిని గంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం నూతన మున్నూరు కాపు సంఘాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఈదులయ స్వామి, గౌరవ అధ్యక్షులుగా ఆకుల నర్సింలు, ఉపాధ్యక్షులుగా ఆకుల శివ దినం, దొడ్డే రాజు, ప్రధాన కార్యదర్శిగా ఆకుల సాయిలు, జాయింట్ సెక్రెటరీగా తోట రవి, పబ్బ సంజీవులు, కోశాధికారి మిద్దెల గంగారెడ్డి, కార్యవర్గ సభ్యులు క్యామ నరేందర్, తిపిరిశెట్టి భాస్కర్, గడీల లక్ష్మణ్‌ను ఎన్నుకున్నట్లు అధ్యక్షులు తెలిపారు. అనంతరం అధ్యక్షుడిని పూలమాలతో సన్మానించారు. అందరికీ మిఠాయిలు తినిపించారు.

కొత్త పథకాలకు
ఫీల్డ్ సర్వే ప్రారంభం



పిట్లం: సర్వే నిర్వహిస్తున్న అధికారులు



గాంధారిలో..



పొతంగల్‌లో..

- **సర్వేను పరిశీలించిన అధికారులు**

నవతెలంగాణ-విలేకరుల బృందం

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్తరేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వేను అధికారులు గురువారం ప్రారంభించారు. అందులో భాగంగా పలు గ్రామాల్లో సర్వే చేపట్టారు. ఆ సర్వేను ఉన్నతాధికారులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

పిట్లం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న కొత్త పథకాలకు లబ్దిదారుల ఎంపిక నిమిత్తం మండల అధికారులతో ఫీల్డ్ సర్వేను గురువారం ప్రారంభించనున్నట్టు మండల ప్రత్యేక అధికారి వామన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టనున్న రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకాలకు లబ్దిదారుల ఎంపిక నిమిత్తం తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో కమలాకర్‌తో వేర్వేరు గ్రూపులుగా ఏర్పాటు చేసి మొదటి రోజున మండల కేంద్రంలో పాల్గొని ఫీల్డ్ సర్వే నిర్వహించినట్టు తెలిపారు. ఈ నెల 16 నుంచి 20 వరకు నిర్వహించనున్న సర్వే ఆధారంగా లబ్దిదారుల జాబితా సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. 21 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహించిన అనంతరం డాటా ఎంట్రీ ఆధారంగా 25న రాష్ట్ర ప్రభుత్వానికి కొత్త పథకాల లబ్దిదారుల జాబితాలను నివేదించనున్నట్టు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి కమల, ఆర్ఐ శీతల్, ఏఈఓ వీణ, పంచాయతీ సెక్రటరీ బలరాం, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా సర్వే

గాంధారి : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను, అలాగే రైతు భరోసా సర్వేను మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో అధికారులు చేపట్టారు. ఈ సర్వేను మండల ప్రత్యేక అధికారి లక్ష్మిప్రసన్న సందర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్‌రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్, ఏవో రాజలింగం, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కోసం టీమ్ వెరిఫికేషన్..

పొతంగల్ : మండలంలోని దోమలెడ్గి, హెగ్డోలి, కల్లూరు గ్రామాలలో గురువారం రైతుభరోసా టీమ్, వెరిఫికేషన్ చేసినట్లు వ్యవసాయ అధికారిణి నిశిత తెలిపారు. అట్లాగే కోటగిరి మండలంలోని, లింగాపూర్ గ్రామాన్ని తహసీల్దార్ గంగాధర్ సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. వల్లభాపూర్, బర్దీపూర్, లింగాపూర్, గన్నవరం గ్రామాల్లోనూ రైతు భరోసా బృందాల పరిశీలన కొనసాగుతోందని తెలిపారు.

రేషన్ కార్డుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి..

భిక్కనూర్ : రేషన్ కార్డుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి రజిత తెలిపారు. గురువారం భిక్కనూర్ పట్టణంలో రేషన్ కార్డుల సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. జిల్లా అధికారుల నుంచి వచ్చిన వివరాల ప్రకారం అర్హులైన వారిని గుర్తించి అనర్హులను తొలగించాలని పంచాయతీ కార్యదర్శి మహేష్‌గౌడ్‌కు సూచించారు. మండలంలోని ఆయా గ్రామాలలో కార్యదర్శులు నిర్వహిస్తున్న రేషన్ కార్డుల సర్వేను తప్పులు లేకుండా చూడాలని కార్యదర్శులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

రేషన్ కార్డుల వెరిఫికేషన్..

నిజాంసాగర్ : ప్రజాపాలన కార్యక్రమంలో కొత్త రేషన్ కార్డులను దరఖాస్తు చేసుకున్న వారికి జిల్లా కేంద్రం నుంచి వచ్చిన లిస్టు ప్రకారం రేషన్ కార్డుల వెరిఫికేషన్ జనవరి 16 నుంచి 20 వరకు ఉంటుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్ తెలిపారు. జిల్లా కేంద్రం నుంచి వచ్చిన కొత్త రేషన్ కార్డ్ లిస్టు ఆధారంగా గురువారం మండల ప్రత్యేక అధికారి శ్రీపతితో కలిసి ఆయన బంజేపల్లి, గున్కులు, బుర్గులు గ్రామాలలో వెరిఫికేషన్ చేశారు. ఈ నెల 20 నుంచి గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

రేషన్ కార్డుల సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి..

జుక్కల్ : మండలంలోని 30 గ్రామ పంచా యతీల పరిధిలో గల పేద కుటుంబాలకు చెందిన రేషన్ కార్డుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని, అం దుకు సర్వే అధికారులు కృషి చేయాలని జుక్కల్ ఎంపిడిఓ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని గ్రామాలలో సందర్శించి సర్వే చేస్తున్న అధికారుల పనితీరును పరిశీలించారు. ప్రభుత్వ నిర్దేశాలను పాటిస్తూ సర్వే పూర్తిచేసి మండలాధికారులకు నివేదికలు అందజేయాలని ఎంపీడీవో సర్వే అధికారులకు సూచించారు. అదేవిధంగా మండలంలో సర్వే చేస్తున్న అధికారులు గ్రామాలలో లేని నిరుపేద కుటుంబాలను కూడా గుర్తించాలని వారిని ఎక్కడున్నా గ్రామాలకు పిలిపించి వారి వివరాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీఓ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా సర్వే పరిశీలించిన ఎమ్మార్వో..

భిక్కనూర్ : మండలంలో వ్యవసాయ అధికారులు చేపడుతున్న రైతు భరోసా సర్వే కార్యక్రమాన్ని తహసీల్దార్ శివప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయానికి అనుకూలమైన భూములు, వ్యవసాయానికి అనుకూలం కాని భూములను పకడ్బందీగా సర్వే చేయాలని వ్యవసాయ అధికారులకు, రెవెన్యూ సిబ్బందికి సూచించారు. గతంలో వ్యవసాయం చేసి ప్రస్తుతం వెంచర్లు, ఇతర కమర్షియల్ అవసరాలకు ఉపయోగిస్తున్న భూములను గుర్తించాలని తెలిపారు. త్వరితగతిన రైతు భరోసా సర్వే పూర్తి చేసి పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ అపర్ణ, మండల వ్యవసాయ అధికారి శోభ, ఇన్‌స్పెక్టర్ బాలయ్య, సర్వేయర్ కిరణ్, ఏఈఓ వినోద్‌గౌడ్, పంచాయతీ సిబ్బంది, తదితరులున్నారు.

మద్నూర్ : రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ తదితర పథకాల అమలు కోసం మండల ప్రత్యేక అధికారి రాజు, ఎంపీడీవో రాణి, తహసీల్దార్ ఎండి ముజీబ్, డిప్యూటీ తహసీల్దార్ ఆర్ఐ శంకర్, మండల వ్యవసాయ అధికారి రాజు, పంచాయతీ కార్యదర్శి ఏఈఓ, తదితరులు లబ్ధిదారుల ఎంపికపై అధికారులు సర్వే చేపట్టారు.

బోధన్ : అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం తెలుపు రేషన్ కార్డులను మంజూరి చేయడానికి అర్హులైన నిరుపేదల సర్వేకు శ్రీకారం చుట్టింది. పట్టణంలోని 12వ వార్డులో మున్సిపల్ అధికారులు సర్వే నిర్వహించారు.



జుక్కల్‌లో..



భిక్కనూర్‌లో..



మద్నూర్‌లో..

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి

- **కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి**



మాట్లాడుతున్న మండలాధ్యక్షులు జూకంటి వెంటకటెడ్డి

నవతెలంగాణ-తాడ్వాయి

రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో మనం బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు సంతాయిపేట్ గ్రామంలో సంక్షేమ పథకాలను గడపగడపకూ వివరిస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మనం బలపరుచుకున్న అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకొని సత్తా చాటాలన్నారు. సంక్షేమ పథకాల వివరాలను బడుగు, బలహీనవర్గాల కుటుంబ యజమానులకు పూర్తిస్థాయిలో తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి, డైరెక్టర్ సుతారి సాయవ్వ, గ్రామ అధ్యక్షులు ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణచారి, గైని శివాజీ, మండల సమన్వయ కమిటీ నాయకులు, మాజీ సర్పంచ్ బండారు సంజీవ్, రాజు పంతులు, కంది విట్టల్, మురళి, జగదీశ్వర్ గ్రామ కార్యకర్తలు తదితరులున్నారు.

అత్యవసర సమయంలో రక్తదానం



రక్తదానం చేస్తున్న శ్రీనివాస్

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో రక్తహీనతతో చికిత్స పొందుతున్న మంజుల అనే పేషంట్‌కు బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో పేషంట్ కుటుంబ సభ్యులు కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులను సంప్రదించగా ఒక్క ఫోన్ కాల్‌తో వెంటనే స్పందించిన కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు చెన్నోజీ శ్రీనివాస్ ఒక ప్రాణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో వెంటనే వచ్చి రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ.. రక్తం దానం చేస్తే మళ్లీ రక్తం వస్తుందని కానీ.. రక్తం అందకపోతే ప్రాణం తిరిగి రాదని తెలిపారు. మనం చేసే రక్తదానం వలన వెలకట్టలేని విలువైన ప్రాణంరక్షించబడుతుందన్నారు. యువత మానవత్వంతో స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలన్నారు. ఈ సందర్భంగా ఒక్క ఫోన్ కాల్ చేయగానే వచ్చి రక్తదానం చేసిన శ్రీనివాస్‌కు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచర్ల శ్రీకాంత్, పేషంట్ కుటుంబ సభ్యులు, కేబీఎస్ బ్లడ్ సెంటర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎంపీ



అంత్యక్రియలకు హాజరైన మాజీ ఎంపీ

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కొప్పుల భాస్కర్‌రెడ్డి గుండె పోటుతో చికిత్స పొందుతూ హైదరాబాద్ ఆస్పత్రిలో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ భాస్కర్‌రెడ్డి పార్థివ దేహానికి గురువారం నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వారి వెంట సెన్సార్ బోర్డు మెంబర్ రామకృష్ణతో పాటు బిజెపి మండలాధ్యక్షులు కుంటరామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు విఠల్, ఏలేటి భూమిరెడ్డి, రవి, రమేష్, జయపాల్‌రెడ్డి, బాపురెడ్డి, ధర్మరెడ్డి, జయపాల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న టాటా ఏసీ

- **ఐకెపి ఎపిఎంకు తీవ్ర గాయాలు**

నవతెలంగాణ-భిక్కనూర్



గాయపడిన్న ఐకెపి ఎపిఎం

భిక్కనూర్ పట్టణంలోని ఐకెపి కార్యాలయంలో ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ కాచాపూర్ గ్రామంలో వీవోఏలతో సమావేశంలో భాగంగా కాచాపూర్ గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో వెనుక నుంచి అతివేగంగా వస్తున్న టాటాఏసీ వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొనగా ఏపీఎం శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి పోలీసులకు, ఐకెపి కార్యాలయానికి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు, ఐకెపి సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని తీవ్ర గాయాలైన ఏపీఎం శ్రీనివాసును చికిత్స నిమిత్తం కామారెడ్డి ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన టాటా ఏసీపై ఫిర్యాదు చేసినట్లు ఐకెపి కార్యాలయ సిబ్బంది తెలిపారు.

ప్రారంభమైన మదనన్న కబడ్డీ పోటీలు



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పక్కన సత్యం టౌన్షిప్ వెంచర్‌లో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మదన్ అన్న కబడ్డీ పోటీలను ఆర్డిఓ మన్నె ప్రభాకర్, డీఎస్పీ శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాంరెడ్డి చేతుల మీదుగా మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. క్రీడాజ్యోతిన వెలిగించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అతిథులు మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి మండలంలో కబడ్డీ పోటీలు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు ఎన్నడూ లేని విధంగా కుడుముల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మదనన్న కబడ్డీ పోటీలు జిల్లాస్థాయిని తలపించేలా ఉన్నాయన్నారు. క్రీడాకారులు తమ సత్తాను చాటుకోవాలని, మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులు ఎదగాలన్నారు. క్రీడల వలన స్నేహ సంబంధాలు పరిచయాలు పెరుగుతాయన్నారు. క్రీడాకారులకు క్రమశిక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు, నాయకులు, అతిథులు, కార్యకర్తలు, కబడ్డీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బడి బయట పిల్లల గుర్తింపు

నవతెలంగాణ-నిజాంసాగర్



బడిబయటి పిల్లలను గుర్తిస్తున్న రిసోర్స్ పర్సన్

మండలంలోని అచ్చంపేట్ జడ్పిహెచ్ఎస్ కాంప్లెక్స్ పరిధిలోని మాగి హ్యబిటేషన్ పరిధిలో బడి బయట పిల్లలను గుర్తించినట్టు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ శ్రీధర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం మండల విద్యాధికారి పర్యవేక్షణలో మాగి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సమీనా బేగం సమక్షంలో బడి ఈడు పిల్లలు బడి బయట ఉండకుండా బడిలోనే ఉండేలా వారిని గుర్తించి బడిలో చేర్పించనున్నట్టు తెలిపారు. అందులో భాగంగా మాగి గ్రామంలో 9వ తరగతి చదువుతూ మధ్యలో బడి మానేసిన విద్యార్థిని గుర్తించినట్టు పేర్కొన్నారు. ఆ విద్యార్థినికి సంక్రాంతి సెలవుల అనంతరం స్థానిక నిజాంసాగర్ కస్తూర్బా బాలికల పాఠశాలలో చేర్పించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం కాంప్లెక్స్ పరిధిలోని అన్ని హ్యబిటేషన్‌లో ఈనెల 30 వరకు కొనసాగుతుందని అన్నారు. 15 సంవత్సరాల నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్థులు విద్యను మానేసిన వారికి ప్రత్యేకంగా తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీలలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యలో ప్రవేశం కల్పించనున్నట్టు ఆయన తెలిపారు. 5 నుంచి 14 సంవత్సరాల వయసులోపు విద్యార్థులను గుర్తించి స్థానిక పాఠశాలలో చేర్పిస్తామన్నారు. కావున బడి ఈడు పిల్లలను తమ తల్లిదండ్రులు బడిలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాగి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సమీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

సాలూర క్రికెట్ టోర్నమెంట్ విజేత ఛత్రపతి టీమ్

- **హోరాహోరీగా సాగిన టోర్నమెంట్**

నవతెలంగాణ-బోధన్



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సాలూర సొసైటీ చైర్మెన్ అల్లె జనార్దన్ సాలూర క్రికెట్ టోర్నమెంట్ సీజన్-4 పేరుతో నిర్వహించిన క్రికెట్ టోర్నమెట్ పది రోజుల పాటు రసవత్తరంగా సాగింది. గురువారం క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. ఈ మ్యాచ్‌లో కల్దుర్కి, సాలూర టీమ్‌లు తలపడ్డాయి. ఫైనల్‌గా సాలూర ఛత్రపతి టీమ్ సభ్యులు విజేతలుగా నిలిచారు. కల్దుర్కి టీమ్ ద్వితీయ స్థాయిలో నిలిచింది. ఛత్రపతి క్రికెట్ టీమ్‌కు కప్‌తో పాటు రూ.22,222 నగదు బహుమతి, కల్దుర్కి టీమ్‌కు రూ.11,111 నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహశీల్దార్ శశిభూషణ్ మాట్లాడుతూ.. యువకులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటలము సహజమని కావున వాటి స్ఫూర్తితో ముందుకుసాగి భవిష్యత్‌లో ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ అల్లె జనార్దన్, పిఆర్టియు నాయకులు ఇల్తెపు శంకర్, అల్లె రమేష్, సురేష్ పటేల్, నాగరాజు, బుద్దె లక్ష్మణ్, మందర్న రవి, ప్రకాష్ పటేల్, కన్నె సాయిరెడ్డి, సిఈఓ బసవంతరావు పటేల్, తదితర గ్రామాలకు చెందిన క్రీడాకారులు, గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
4
శుక్రవారం | జనవరి 17, 2025 | www.navatelangana.com

అయ్యప్ప స్వాముల శబరియాత్ర



నవతెలంగాణ-ఎర్గట్ల

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు మండల దీక్ష ముగించుకుని మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఇరుముడి కట్టుకుని, గురువారం శబరియాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ...41 రోజులుగా నియమనిబంధనలతో కఠినతరంగా స్వామి వారికి పూజలు నిర్వహించామని, నేటితో దీక్ష ముగిసిందని, మాల విరమణ కోసం శబరి యాత్రకు బయలుదేరామని తెలిపారు.

ఆరోగ్య చైతన్య వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఆర్మూర్

ఆరోగ్య చైతన్య వేదిక ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని తేజ ఆసుపత్రి సహకారంతో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను పట్టణ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వివేకానంద్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ప్రజలకు ప్రజారోగ్యంపై స్వచ్ఛందంగా అవగాహన కలిగించడం హర్షించదగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య చైతన్య వేదిక డివిజన్ కన్వీనర్ జక్కుల మోహన్ ,గంగాసాగర్ కార్యాలయ సిబ్బంది నవీన్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

చైన్ స్నాచింగ్ నేరస్తుల అరెస్ట్



చైన్ స్నాచింగ్ నేరస్తులను అరెస్టు చేసిన పోలీసులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని గౌతమ్ నగర్‌లో చైన్స్ స్నాచింగ్‌కు పాల్పడిన నేరస్తులను అరెస్టు చేసినట్లు మూడవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ హరిబాబు తెలిపారు. గురువారం మూడవ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి 4న గౌతమ్ నగర్లో తెల్లవారు జామున చైన్ స్నాచింగ్ జరగగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. గురువారం 3వ టౌన్ పోలీసులు నేరస్తులను పట్టుకన్నారు. నేరస్తులు కూడా గౌతమ్ నగర్ చెందిన వారే. గతంలో నేరాలు చేసిన సాయి పథకం ప్రకారం గౌతమ్ నగర్‌లో చైన్ స్నాచింగ్ చేశాడ. ఆయనకు సహాయం చేసిన కీర్తిరాజ్‌ను పోలీసులు కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలిస్తున్నామన్నారు.

యువతకు క్రీడలూ ముఖ్యమే

- జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి



క్రీడాకారులను పరిశయం చేసుకుంటున్న పసుపు బోర్డు చైర్మన్

నవతెలంగాణ-ఆర్మూర్

యువతకు విద్యతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో ఎమ్మెల్యే కప్ టీ-10 టోర్నమెంట్ ప్రారంభంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రికెట్ ఆడారు. ఆయన బ్యాటింగ్ చేయగా బిజెపి రాష్ట్ర నాయకులు లోక భూపతిరెడ్డి బౌలింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. క్రీడాకారులు జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు కంచెట్టి గంగాధర్, అనిల్, ప్రశాంత్, మందుల బాలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అసత్య ప్రచారం చేస్తే ఊరుకోము..




మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నిర్విరామ కృషి చేస్తున్నారని, ఓర్వలేని బీ ఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటని మున్సిపల్ మాజీ చైర్మన్ కంచెట్టి గంగాధర్ అన్నారు. పట్టణ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలు ప్రజలకు తెలుసని అన్నారు. నందిపేట్ లో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి వాల్ పోస్టర్లు అంటించడంపై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాలు ఎమ్మెల్యేను విమర్శిస్తే ఊరుకునేది లేదని అన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సంతోష్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు నూతల శ్రీనివాస్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, జిల్లా అధికార ప్రతినిధులు అనిల్, గంగాధర్, మందుల బాలు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్, నెట్ కిట్లు అందజేత



నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్ పల్లి మండలంలోని డిచ్ పల్లి తాండ లోని రాథోడ్ యూత్ సభ్యులకు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగ సంజీవ్ రెడ్డి యూత్ సభ్యులకు వాలీబాల్, నెట్ కిట్లులను గురువారం అందచేశారు. ఈ సందర్భంగా ఒలింపిక్ అధ్యక్షులు మాట్లాడుతూ.. యువత పెడదారిన పట్టకుండా యువకులు క్రీడలపై ఆసక్తి కనబర్చాలని, ఎటువంటి చెడు వ్యాసనాలకు, ఆన్లైన్ ఆటలకు అలవాటు పడవద్దని సూచించారు. తమతల్లి తండ్రులు, గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు క్రీడలను, క్రికారులను ప్రోత్సాహించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ ఉపాధ్యక్షులు గాధరి సంజీవరెడ్డి, తాండ యువకులు గద్దర్, గణేష్, యూత్ సభ్యులు నితిన్, అనిల్, సిద్ధు, దినేష్, సందీప్, అర్జున్, గణేష్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లా.. సెటిల్మెంట్ల అడ్డాలా..

నవతెలంగాణ-ఆర్మూర్

శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన పోలీస్ అధికారుల తీరు మారడం లేదు. జిల్లాలోని భీమ్‌గల్ సీఐ, ఎస్ఐలు వేధింపులకు గురి చేస్తున్నారని ఛేంగల్ గ్రామానికి చెందిన నితీష్ అనే వ్యక్తి సెల్ఫీ వీడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టడం తీవ్ర కలవరం రేపుతుంది. వాళ్ల వేధింపులు తాళలేక పోతున్నానని ఆత్మహత్య చేసుకుంటానని డిఐజి కార్యాలయం, మానహ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేయడం బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల్లో తీవ్ర కలవరం రేపింది. ఆ వీడియో ద్వారా ఆవేదన వ్యక్తం చేయడం పట్ల సర్వత్రా విమర్శలకు దారి తీయగా, తామేమి వేధించలేదని పోలీసులు చెప్తున్నారు. వారి వేధింపులు భరించలేక ఎక్కడెక్కడో ఇతర గ్రామాల్లో తల దాచుకోవాల్సిన దుస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు.

ముక్కుపిండి వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు

సెటిల్‌మెంట్లపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు



ప్రజా ప్రతినిధుల కనుసన్నల్లో...

ప్రజా ప్రతినిధులు నాయకుల కనుసన్నల్లో నడుస్తున్న అధికారులు ఏదో ఒక సందర్భంలో ఇబ్బందులు పడాల్సి వస్తుందని, కానీ వాళ్ళు చెప్పినట్టే వినాల్సి రావడం ఇబ్బందికరంగా మారిందని ఓ పోలీస్ అధికారి అభిప్రాయపడ్డారు. గత కొన్ని నెలల క్రితమే పలువురు పోలీస్ అధికారులను బదిలీలు సైతం చేశారు. తీరు మారని పోలీసుల వ్యవహార శైలిపై ఉన్నతాధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. భీమ్‌గల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నవీన్‌పై ఇటీవల జరిగిన పరిణామాలతో ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు.

ముక్కు పిండి వసూలు..

జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో స్టేషన్ బెయిల్ నుంచి ఇతర పనులకు ఒక్కో పనికి ఒక్కో రేట్లు నిర్ణయించి వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఎక్కువయ్యాయి. పోలీస్ శాఖకు కొందరు అధికారుల అవినీతి మచ్చ తెస్తున్నారు. కొందరు అధికారులు చేస్తున్న అతితో ఫ్రెండ్లీ పోలీస్‌కు అర్థం లేకుండా పోతుంది. ప్రధానంగా సెటిల్మెంట్లు, వసూళ్లతో పోలీస్ శాఖ ప్రతిష్ట మరింత దిగజారుతోంది. సబ్ డివిజన్ పరిధిలోని కొంతమంది పోలీస్ అధికారుల వ్యవహారంపై ఇంటిలిజెన్స్ అధికారులు కూడా నివేదికలను పంపించగా పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. పైరవీల ద్వారా వచ్చిన అధికారులు తమకు నచ్చిన రీతిలో వ్యవహరించడం, వారి తీరు మారకపోవడం తీవ్ర చర్చంచనీయం అవుతోంది. జిల్లాలో ఆరోపణలు చేస్తున్న వ్యక్తులు ఇక్కడ ఉన్నటువంటి పైఅధికారులకు ఫిర్యాదు చేస్తే పనులు కావడం లేదని హైదరాబాద్‌కు వెళ్లి నేరుగా ఫిర్యాదు చేస్తున్నారు.

యథేచ్ఛగా సెటిల్మెంట్లు..

జిల్లాలోని కొన్ని స్టేషన్ల పరిధిలో భూ దందాల్లో సెటిల్మెంట్లు, ఇసుక, మొరం రేషన్ బియ్యం, ఇతర దందా వ్యవహారంలో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న పోలీసులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నవి. మంచి పోస్టింగ్ కోసం ప్రయత్నాలు చేయడం, దొరకగానే వసూళ్లకు ఎగబడటం కొందరు అధికారులకు అలవాటుగా మారింది. ఏ అవకాశాన్ని వదులుకోకుండా విచ్చలవిడిగా వసూలు చేస్తూ పోలీస్ శాఖకు మచ్చ తెస్తున్నారు. ఓవైపు అవినీతి మరకను తొలగించేందుకు ప్రభుత్వం దష్టి పెట్టిన, డబ్బుల యావలో ఉన్న అధికారులు మాత్రం దిగజారుతూనే ఉన్నారు. ఏసీబీ అధికారులకు పట్టుబడుతున్న పోలీస్ శాఖలో మార్పు రావడం లేదు. గతంలో కొద్ది నెలల క్రితమే వచ్చిన ఆర్మూర్ పోలీస్ స్టేషన్‌కు ఇద్దరు ఎస్సైలు డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలలో రావడంతో అప్పటి సిపి నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేసి సిపి కార్యాలయానికి అటాచ్ చేశారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన 18 మందికి జైలు శిక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈనెల 15న నిజామాబాద్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ పరిధిలో పలు పోలీస్ స్టేషన్ల వారిగా పట్టుబడిన సంబంధింత పోలీస్ స్టేషన్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి వారిని గురువారం జిల్లా కోర్టులో హాజరు పరిచారు. వారికి స్పెషల్ జుడిషియల్ 2వ క్లాస్ మెజిస్ట్రేటు నూర్జహాన్ బేగం జైలు శిక్ష విధించినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. టౌన్ 2 పియస్ పరిధిలోని ఎమ్‌డి. అసాద్ హైమద్-నాగారాం ఒక రోజు జైలు శిక్ష, టౌన్ 5 పియస్ పరిధిలోని ముప్కాల్ మండలంలోని సిర్పూర్ బద్ది భూమయ్యకు ఒక రోజు జైలు శిక్ష, మాక్లూర్ పియస్ పరిదిలోని నిమ్మల చిన్న ఒడ్డెన్నక ఒక రోజు జైలు శిక్ష, చాచేవార్ ప్రదీప్ -పిప్రి కాలని, బైంసా మండలంకు రెండు రోజుల జైలు శిక్ష, మోపాల్ పియస్ పరిధిలోని కంజరకు చెందిన అదరంగి సాయిలుకు ఒక రోజు జైలు శిక్ష, రాణాకుర్దుకు చెందిన సిహెచ్. స్వామీగౌడ్‌కు ఒక రోజు జైలు శిక్ష విధించినట్టు తెలిపారు. నిజామాబాద్ రూరల్ పియస్ పరిధిలోని మారుతినగర్‌కు చెందిన ప్రకాశ్ నారాయణ్‌కు రెండు రోజులు జైలు శిక్ష, ఆదర్శనగర్‌కు చెందిన వి. దయాకర్‌కు ఒక రోజు జైలు శిక్ష విధించినట్టు తెలిపారు. గౌతంనగర్‌కు చెందిన ఎమ్. భూమయ్యకు, జక్రాన్‌పల్లి పియస్ పరిదిలోని ఇంధూర్ నాగరాజుకు, సిరికొండ పియస్ పరిధిలోని సిరికొండకు చెందిన బండి విజయ్‌కు, ఎంద్ల రాఖేష్‌కు, దుబ్బాక రాజ్ కుమార్, పెద్దవాల్గోట్‌కు చెందిన అల్లెపు రమేష్, బందెల ధర్మపురి, కొండూర్‌క చెందిన నాయుడి సాయికి పందిమడుగుకు చెందిన సుంకవక్క నర్సయ్య, చిన్నవాల్గోట్‌కు చెందిన బదాల భాస్కర్‌కు రెండురోజులు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

రైతు భరోసాపై సర్వే

నవతెలంగాణ-ఎడపల్లి

రైతు భరోసా కోసం లబ్దిదారులను ఎంపిక చేసేందుకు గానూ అధికారులు పంట పొలాలను సందర్శించి రైతుకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తారని మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధి రామేశ్వర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలలో గల రెవెన్యూ శివారులో ఉన్న రైతులు సర్వేకు వచ్చే లోకల్ టీం సిబ్బందికి, అధికారులకు సహకరించాలని కోరారు. ఈ నెల 16 నుంచి 20 వరకు రైతు భరోసా సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు సూచించారు. 16న ఎడపల్లి, కుర్నపల్లి, 17న అంబం(వై), ఇబ్రహీంపూర్, జానకంపేట, 18న బ్రాహ్మణపల్లి, తానాకలాన్, 19న మంగల్‌పాడ్, జంలం, పోచారం, 20న జైతాపూర్ గ్రామాలలో రైతు భరోసాపై మండల స్థాయి టీంతో పాటు, స్థానిక లోకల్ టీంస్థాయి సంబంధిత అధికారులు సందర్శిస్తున్నట్టు తెలిపారు. స్థానిక రైతులు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలని పేర్కొన్నారు.

రేషన్ కార్డులపై క్షేత్రస్థాయి పరిశీలన



లబ్ధిదారుల వివరాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని నాగపూర్, కమ్మర్‌పల్లి గ్రామాల్లో గురువారం ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక కోసం క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. ప్రజా పాలన దరఖాస్తుల్లో భాగంగా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను పరిశీలించేందుకు ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొత్త రేషన్ కార్డు మంజూరుకు లబ్ధిదారులు అర్హులా? కాదా అనే వివరాలను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా అర్హుల జాబితాను సిద్ధం చేసేందుకు క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 20 వరకు ఆయా గ్రామాల్లో క్షేత్ర పరిశీలన నిర్వహించి జాబితాను సిద్ధం చేసి 21 నుండి చేపట్టనున్న గ్రామసభల్లో జాబితాను ప్రవేశపెట్టి, గ్రామ సభలో ఆమదం పొందిన తర్వాత అర్హుల జాబు తాను జిల్లా కలెక్టర్ కు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గంగా జమున, సంధ్య, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

లెనిన్ శత వర్ధంతి సభను జయప్రదం చేయండి

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియల్ సభ్యులు ప్రభాకర్



వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియల్ సభ్యులు ప్రభాకర్

నవతెలంగాణ-ఆర్మూర్

కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి ముగింపు సభ ను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి ప్రభాకర్ పిలుపునిచ్చారు. పట్టణంలో మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ శతవర్ధంతిసభ గోడ ప్రతిని, మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జనవరి 21, 2025 నాటికి మార్క్సిస్ట్ మహోపాధ్యాయుల్లో ఒకరైన కామ్రేడ్ లెనిన్ అమరుడై వంద సంవత్సరాలు అవుతుందన్నారు. ఈసందర్భంగా 2025 జనవరి 21న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఆయన కృషిని తెలియజేయాలనీ, రచనలను అధ్యయనం చేయాలని, సభలు, సమావేశాలు నిర్వహించాలనీ పిలుపునిచ్చిందని అన్నారు. కామ్రేడ్ లెనిన్ విప్లవ సైద్ధాంతిక వేత్తనే కాకుండా రష్యాలో విప్లవాన్ని విజయవంతంగా తీసుకొచ్చిన విప్లవసేనాని అన్నారు. విప్లవ సిద్ధాంతాన్ని ఆచరణ, కార్యాచరణలకు తీసుకొచ్చిన విప్లవ యోధుడు కామ్రేడ్ లేని అన్నారు. ప్రపంచ విప్లవోద్యమాలకు కామ్రేడ్ లెనిన్ ఆదర్శప్రాయుడన్నారు. ఈ సభలో పార్టీ శ్రేణులు, విప్లవ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి దేవారం, జిల్లా నాయకులు సురేష్, రాజేశ్వర్, డివిజన్ నాయకులు కిసాన్, మండల నాయకులు అరవింద్, నారగౌడ్, సాయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆలోచన దోరణి మారుతుంది..

- పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్గోట్ రవీందర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి



క్రీడాల్లో పాల్గొనడం ద్వారా ఆలోచన దోరణి మారుతుందని, యువత క్రిడలపై మక్కువ చూపాలని పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్గోట్ రవీందర్ పేర్కొన్నారు. పిఒడబ్లు,పివైఎల్ సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా గ్రామీణ క్రీడా పోటీలు డిచ్‌పల్లి మండల కేంద్రంలోని గన్ పూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్గోట్ రవీందర్ పాల్గొని మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం ద్వారా శరీరం దృఢంగా మారుతుందని, తద్వారా సమాజాన్ని అర్థం చేసుకోవడానికి ఎంతగానో కృషి చేయవచ్చన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకన్న, టి యు సి ఐ జిల్లా నాయకులు మురళి, కిషన్, శ్రీనివాస్, గంగాధర్, మోహన్, లలిత, వి డి సి సభ్యులు గంగాధర్, సుదర్శన్, తిరుపతి ,సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాగులో ఉన్న భూములను గుర్తించాలి

నవతెలంగాణ-భీంగల్ రూరల్

భీంగల్ మండలం జాగిర్యాల గ్రామంలో రైతుభరోసా అమలులో భాగంగా సాగులో ఉన్న వ్యసాయ భూములను గుర్తించేందుకు ఎమ్ఆర్ఓ, అధికారులు గురువారం క్షేత్రస్థాయిలో సర్వే ప్రారంభించారు. ప్రభుత్వం ఈనెల 26 నుంచి రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రారంభిస్తోంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేర ఎకరానికి 10 వేల సాయాన్ని అందించగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా పేరిట ఆర్థికసాయాన్ని 12 వేలకు పెంచింది. ఈ పథకాన్ని సాగులో ఉన్న భూములకే వర్తింపచేయాలన్న ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేపడుతున్నారు. కార్యక్రమంలో ఏఓ దివ్య, గ్రామ కార్యదర్శి అర్చన, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



రికార్డును పరిశీలిస్తున్న అధికారి

ఐఎఫ్‌టీయు విలీన సభను విజయవంతం చేయండి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఐఎఫ్‌టీయు విలీన సభ పోస్టర్‌ను భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో డిచ్‌పల్లి మండల కేంద్రంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి జె పిగంగాదర్ మాట్లాడుతూ..

కొత్తగూడెం ఐఎఫ్టీయుల విలీన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీడీ కార్మికులకు చేయూత పథకం కింద 4 నాలుగు వేల 16 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇంతవరకు ఇవ్వలేదన్నారు. వృద్ధాప్య పెన్షన్లు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంలోని నరేంద్ర మోడీ సర్కారు కార్మిక చట్టాలు 44గా ఉండే వాటిని నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికులకు ఉరితాళ్లుగా బిగించడాని, దానిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యాదమ్మ, గంగమ్మ, జై స్వప్న, లలిత, సరళ, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శుక్రవారం | జనవరి 17, 2025 | www.navatelangana.com

ఎమ్మార్పీఎస్ రథయాత్రకు తరలిన మాదిగలు

నవతెలంగాణ-బోధన్



ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లక్ష డప్పుల, వేయి గొంతుకల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేపడుతున్న రథయాత్ర గురువారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించింది. దాంతో ఈ రథయాత్రలో పాల్గొనడానికి సాలూర మండలానికి చెందిన దండోర సంఘం నాయకులు డప్పులతో తరలివెళ్లారు. లక్ష డప్పుల, వేయి గొంతుకల కార్యక్రమంలో ప్రతి గ్రామం నుంచి మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో అధ్యక్షులు సుభాష్, రవి, మరయ్య, లింబయ్య, సంతోష్, సాయిలు, పీరయ్య, పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం మండలాధ్యక్షునిగా బాలకిషన్

నవతెలంగాణ-లింగంపేట్



మున్నూరుకాపు సంఘం మండల కమిటీ అధ్యక్షునిగా గుండ బాలకృష్ణను గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో మండలస్థాయి మున్నూరుకాపు సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతనంగా మండల కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా చేపూరి పోశెట్టి, ఉపాధ్యక్షులుగా రాములు అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా మల్లయ్య, జాయింట్ సెక్రెటరీగా ఆకుల రాజేందర్, అనురాజ్ కోశాధికారి, సభ్యుడి అంజయ్య, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

కాంగ్రెస్‌కు అడ్డగా ఎల్లారెడ్డి మారేనా..?

- స్థానిక సంస్థల గెలుపే ధ్యేయంగా ఎమ్మెల్యే ప్రయత్నాలు
- ఎమ్మెల్యే ఆదేశాలతో గడపగడపకు కాంగ్రెస్ శ్రేణులు
- గ్రామానికి ఒకరే పోటీలో నిలిచేలా ప్రయత్నాలు
- ప్రజాబలం, బలమైన నాయకుడై ఉండాలి

నవతెలంగాణ-రామారెడ్డి

ఎల్లారెడ్డి నియోజకవర్గం.. కాంగ్రెస్ పార్టీకి అడ్డాగా మార్చేందుకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే కల్వకుంట్ల మదన్మోహన్‌రావు చాప కింద నీరు లాగా కార్యకర్తలను తయారు చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు కమిటీలను ఏర్పాటు చేసి కమిటీల ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్‌గా, వార్డు సభ్యులుగా పోటీ చేసే వారికి ప్రజా బలంతో పాటు, బలమైన నాయకుడై, ఉండే నాయకున్ని ఎన్నుకోవాలని కమిటీలకు సూచించినట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను వివరించాలని ఆదేశించడంతో, నియోజకవర్గంలో ముమ్మరంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేయబోయే పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు.



ప్రచారం చేస్తున్న నాయకులు(ఫైల్)

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 8 మండలాలు ఉండగా వాటి పరిధిలో ఒక మున్సిపాలిటీతో పాటు 206 గ్రామ పంచాయతీలు ఉండగా, నూతనంగా మరో 5 గ్రామపంచాయతీలను ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసింది. వీటన్నిటిలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా మదన్‌మోహన్‌రావు ప్రజా ప్రతినిధులతో పాటు నాయకులకు, కార్యకర్తలకు ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేస్తున్నారని సమాచారం. కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు ఏ మేరకు ఫలిస్తాయో, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతారా, ప్రతిపక్షాలకు పట్టం కడతాయా, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎల్లారెడ్డి గ్రామపంచాయతీలు ఏ పార్టీకి మెజార్టీ గ్రామపంచాయతీలు అందిస్తాయో తుది నిర్ణయం ప్రజలదే.

బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించండి

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని సీఆర్పీ రాజయ్య, కృష్ణస్వామి అన్నారు. బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించాలనే కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని మెల్లకుంట తండా గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడవ తరగతి పూర్తి చేసుకుని ఇంటి వద్ద ఉంటున్న విద్యార్థిని లకావత్ సంధ్యను గుర్తించినట్లు వారు పేర్కొన్నారు. విద్యార్థిని బడిలో చేర్పించాలని తండ్రి శంకర్‌కు సూచించినట్లు వారు పేర్కొన్నారు.



సర్వే చేస్తున్న సీఆర్పీ

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డుపనులు ప్రారంభిస్తున్న నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఆదేశానుసారం మండలంలోని పోతాయిపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించినట్టు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బుర్ర నారాగౌడ్ గురువారం తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5లక్షల నిధులు ఎమ్మెల్యే మంజూరు చేశారని తెలిపారు. సీసీ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో గ్రామస్తులు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీనారాయణ, మల్లయ్య, సంద బాలయ్య, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోడీ, ఎంపీ చిత్రపటాలకు పాలాభిషేకం



చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-మద్నూర్

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన మాట ప్రకారం నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు జాతీయ కార్యాలయం మంజూరు చేయడం పట్ల మండల కేంద్రంలోని గాంధీచౌక్ ఆవరణలో మోడీ, ఎంపీ చిత్రపటాలకు గురువారం పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.. నిజామాబాద్‌లో జాతీయ కార్యాలయం పసుపు బోర్డు ఏర్పాటు చేయడం హర్షించదగిన విషయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షులు తుకారాం, ముఖ్య నాయకులు అజయ్ తమ్మేవార్, కృష్ణ పటేల్, కంచన్ యాదవ్, సొసైటీ డైరెక్టర్ సర్కార్ల వార్ బాలకిషన్, ఆర్ సుభాష్, నాయకులు పాల్గొన్నారు.

భూముల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- ఆర్డీవో ప్రభాకర్



సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో

నవతెలంగాణ-లింగంపేట్

గ్రామాల్లో భూముల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్ సూచించారు. గురువారం మండల కేంద్రంలో జరుగుతున్న భూముల సర్వేను ఆయన పరిశీలించారు. గూగుల్ మ్యాప్ ద్వారా వ్యవసాయ, రెవెన్యూ సిబ్బందికి సూచించిన సర్వే నంబర్లకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఆ భూముల్లో వెంచర్లు, కట్టడాలు, కోళ్ల ఫారం, భవన నిర్మాణాలతో పాటు తదితర వ్యవసాయానికి ఉపయోగపడకుండా ఉన్నటువంటి వాటిని క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన సూచించారు. ఈ నెల 16 నుంచి 26వ తేదీ వరకు గ్రామాల్లో సర్వే నిర్వహించనున్నట్టు తెలిపారు. సర్వేలో తప్పులు లేకుండా చూడాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ సరేందర్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి మధుసూదన్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ

- రుద్రూర్ ఎస్ఐ సాయన్న

నవతెలంగాణ-వర్ని(రుద్రూర్)

నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ అని రుద్రూర్ ఎస్ఐ సాయన్న అన్నారు. నవ తెలంగాణ దినపత్రిక నిరంతరం ప్రజల పక్షాన ఉంటుందని కొనియాడారు. సమాజంలో జరిగే అన్యాయాలపై నిర్భయంగా కథనాలను రాస్తుందని వివరించారు. గురువారం మండల కేంద్రంలో నవతెలంగాణ దినపత్రిక 2025 క్యాలెండర్‌ను వయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. పేద, కార్మిక, సమస్యలతో పాటు, ప్రజా గొంతుకగా నవ తెలంగాణ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వర్ని ఉమ్మడి మండల రిపోర్టర్ ఇందూర్ సాయిలు, సీపీఐ(ఎం) కార్యదర్శి నన్నేసాబ్ పాల్గొన్నారు.



మెగా పశువైద్య శిబిరం



పశువుకు వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-జుక్రాన్‌పల్లి

మండలంలోని పడకల్ గ్రామంలో తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించినట్టు మండలా పశు వైద్యాధికారి అశ్రిత తెలిపారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలోని పాడి పశువులకు ఉచితంగా వైద్యం చేసి మందులను అందజేశారు. ముఖ్యంగా గ్రామంలోని గేదెలకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు నిర్వహించి, కృత్రిమ గర్భధారణ కార్యక్రమాన్నిచేపట్టారు. ఆవులకు గేదెలకు గ్రామంలోని అన్ని పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుప్పాల శ్రీనివాస్, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఏడీలు మండల పశువైద్య సిబ్బంది గోపాల మిత్రులు పోశెట్టి ,రాజ్ కుమార్, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ టోర్నమెంట్ విజేత బాల్కొండ



బహుమతి అందుకుంటున్న జట్టు

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని నాగాపూర్ గ్రామంలో బుధవారం మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. పోటీలను కాంగ్రెస్ పార్టీ బాల్కొండ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో ఆరు జట్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానం బాల్కొండ జట్టు, ద్వితీయ స్థానం నాగపూర్ జట్టు గెలుపొందారు. ముగింపు కార్యక్రమంలో నాగపూర్ గ్రామం వాస్తవ్యులు బషీరాబాద్‌లో సిఐగా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ కుమార్ చేతులమీదుగా గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి 3000, ద్వితీయ బహుమతి 1500 రూపాయల ప్రైజ్ మనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అబ్దుల్ కలీం, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వేసవి విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా

అన్ని రకాల నిర్దిష్టమైన చర్యలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాబోవు వేసవి కాలానికి విద్యుత్ డిమాండ్ అనుగుణంగా అన్ని రకాల నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఆర్. రవీందర్, సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ నిజామాబాద్ గారు తెలిపారు.

ఇందులో భాగంగా గత వేసవి కాలం డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని, పెరగబోయే డిమాండ్ అంచనా మేరకు ప్రణాళిక బద్ధంగా అంచనాలు సిద్ధం చేసి సమయానుగుణంగా తగిన మంజూరును తీసుకుని, కొత్తగా 3ఎన్ఓఎస్ పవర్ ట్రాన్ఫార్మర్ల(పిటీ ఆర్) ఏర్పాటుకు మరియు 33/11 సబ్ స్టేషన్ లలోని 1ఎన్ఓఎస్ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడానికి చర్యలు చేపడుతున్నామని అన్నారు.

గడచిన సంవత్సర కాలంగా గరిష్ట డిమాండ్ ఉన్న సమయంలో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మల (డిటీ ఆర్)పై లోడ్ భార ఎంత ఉందో టాంగ్ టెస్టర్ రీడింగ్ తీసుకొని అందుకు అనుగుణంగా కొత్తగా 286 నెంబర్. ట్రాన్ఫార్మర్లు అమర్చడం జరుగుతుందని, లోడ్ మేరకు 317 నెంబర్ . ట్రాన్ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచుతున్నామన్నారు.

మెరుగైన, నాణ్యమైన, విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా అందించడానికి 33 కేవి ఇంటర్ లింకింగ్ లైన్స్ వ్యవస్థను పటిష్టపరిస్తూ ప్రతి ఒక్క 33/11 కేవి సబ్ స్టేషన్ కు అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఫీడర్ ద్వారా విద్యుత్ సరఫరా పునరుద్ధరించడానికి అవసరమైన పనులు పూర్తి చేస్తున్నామని చెప్పాడు.

ఓవర్ లోడ్ ఉన్న 33 కెవి, 11 కెవి ఫీడర్లను గుర్తించి అందుకు అనుగుణంగా లోడ్ రిలీఫ్ చేయడానికి లోడ్ బదలాయింపు చేస్తున్నామని తద్వారా లోడ్ భారం తగ్గి నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని వివరించారు.

మున్సిపాలిటీ టౌన్‌లలో విద్యుత్ అంతరాయాలు సంభవించినప్పుడు అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా అందించడానికి రింగ్ మెయిన్స్ వ్యవస్థను పటిష్ట పరుస్తూ, 11 కేవి ఫీడర్లకు అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఫీడర్ల ద్వారా విద్యుత్ వినియోగదారులకు అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా ఇచ్చే విధంగా చర్యలు చేపడుతున్నామని వివరించారు.

నిర్దిష్టమైన కార్యాచరణ ద్వారా 33 కెవి మరియు 11 కేవీ ఫీడర్లలోని లోపాలను ముందస్తుగా గుర్తిస్తూ తగిన నిర్వహణ కార్యక్రమాలు చేపడుతూ అంతరాయాలు లేని విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

ఇదే విధానాన్ని అనుసరిస్తూ ఎప్పటికప్పుడు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్ఫార్మర్ల (డిటీ ఆర్) నిర్వహణ కార్యక్రమాలు చేపట్టి విద్యుత్ అంతరాయాలను గణనీయంగా తగ్గిందామని తెలియజేశారు. పైన తెలిపిన విధంగా 1324 నెంబర్. ట్రాన్ఫార్మల (డిటీ ఆర్) నిర్వహణను చేపట్టడం జరిగిందని వివరించారు.

అలాగే డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడం వల్ల చాల వరకు ఓవర్ లోడ్ వలన జరిగే విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గించగలిగామని అన్నారు.

33/11 కేవీ సబ్ స్టేషన్లలో ఓకే విసిబీ పై గల 2 లేదా అంతకంటే ఎక్కువ సంఖ్యలో గల 11 కేవీ ఫీడర్లను ప్రత్యేక కార్యాచరణ ద్వారా బె ఎక్సటెన్షన్/ ప్రత్యేకమైన సర్క్యూట్ బ్రేకర్ (విసిబీ) ద్వారా వేరుచేయడం వలన మరింత మెరుగైన విద్యుత్ సరఫరా వినియోగదారులకు అందుతుందని తెలిపారు..

గడచిన కాలానికి జరిగిన అంతరాయాలు (బ్రేక్ డౌన్ల) లను సాంకేతికంగా విశ్లేషించి, వాటి ఆధారంగా బ్రేక్ డౌన్ రెక్టిఫికేషన్ టీం లను నియమిస్తున్నామని వివరించారు.

అత్యవసర సర్వీసులో భాగమైన ఆసుపత్రి, మెడికల్ కాలేజీలు, పోలీస్ స్టేషన్లు లకు అత్యవసర పరిస్థితుల్లో, ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

పైన వివరించిన విధంగా వివిధ నిర్దిష్టమైన కార్యాచరణ ద్వారా, గత వేసవిలో ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణాలకు తీసుకొని వచ్చే వేసవిలో వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన, విద్యుత్ సరఫరా అందించడానికి నిబద్ధతతో, టీజీఎన్పిడిసిఎల్ లోని ప్రతి ఒక్క ఉద్యోగి కంకణ బద్ధులై పని చేస్తున్నామని పేర్కొన్నారు.

సేవ చేయడం అదృష్టం

- మొహమ్మద్ మోహిన్ అహ్మద్ ఖాద్రి
- మత్తడి పోచమ్మ ఆలయానికి రూ.10 లక్షల విరాళం



విరాళాన్ని అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-లింగంపేట్

కుల మతం తేడా లేకుండా సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది, జలమండలి సభ్యులు మొహమ్మద్ మోహిన్ అహ్మద్ ఖాద్రి అన్నారు. గురువారం ఖాద్రి ఫామ్‌హౌస్‌లో మత్తడి పోచమ్మ ఆలయ అభివృద్ధికి రూ.10లక్షలు విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు పెద్ద గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవ చేయడానికి కులం, మతం అడ్డురాదని మందిరాలకు, మసీదులకు, ఆలయాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సేవ చేసే అదృష్టం వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో మత్తడి పోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు దురిశెట్టి అశోక్, గౌరవ అధ్యక్షులు పోతగోని శంకర్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు నారాగౌడ్, రవిగౌడ్, ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-దోమకొండ

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పలువురు సూచించారు. మండలంలోని అంచనూరు గ్రామంలో హార్వెస్ట్ మినిస్ట్రీస్, ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వాహకులు హార్వెస్ట్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ క్యాలేబ్ రాయపాటి, పాస్టర్ రత్నాకర్ హార్వెస్ చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య సేవలు సుమారు 530 మంది వినియోగించుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. నిర్వాహకులను అభినందించారు. ఇందులో 293 మందికి కంటి పరీక్షలు చేసి 89 మందికి కండ్ల అద్దాలు వెంటనే అందజేశారు. కంటి శుక్లం 71 మందికి ఉన్నట్టు గమనించి ఆపరేషన్ కోసం సలహా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని ప్రజలందరూ ఈ ఉచిత వైద్య శిబిరం విజయవంతం కావడంపై నిర్వాహకులు రత్నాకర్‌ను అభినందించారు. ఇలాంటి సేవలు గ్రామంలో తరచూ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంజయ్ రావు, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ బురాని సమత స్వామిగౌడ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, మాజీ ఉప సర్పంచ్ నరేష్, పాస్టర్ రత్నాకర్, సాప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వైద్యశిబిరంలో పాల్గొన్న నాయకులు, వైద్యులు

ఎమ్మెల్యేపై అసత్య ప్రచారం చేస్తే ఊరుకోము



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నిర్విరామ కృషి చేస్తున్నారని, ఓర్వలేని బీ ఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటని మున్సిపల్ మాజీ చైర్మన్ కంచెట్టి గంగాధర్ అన్నారు. పట్టణ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలు ప్రజలకు తెలుసని అన్నారు. నందిపేట్‌లో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి వాల్ పోస్టర్లు అంటించడంపై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాలు ఎమ్మెల్యేను విమర్శిస్తే ఊరుకునేది లేదని అన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సంతోష్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు నూతల శ్రీనివాస్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, జిల్లా అధికార ప్రతినిధులు అనిల్, గంగాధర్, మందుల బాలు తదితరులు పాల్గొన్నారు.